
# నాన్న



## 7

**పి. సత్యవతి**


అస్తమయ సూర్యుడిని మింగేస్తున్న నల్లమబ్బులు..... విసురు గాలి ......... వేసవిలో మామూలే.. గాలిదుమారాలు.. వడగళ్ళ వానలు.... దుమ్ము...

నెలలో చివరి ఆదివారం అమ్మా,ఆవిడ నేస్తం డాక్టర్ మెహరున్నీసా "విశ్రాంతి మందిరా"నికి పోయి వాళ్లతో మాట్లాడి, సుగరూ,బి.పీ చూసి కాసిని మందులూ, మరికాసిని వాళ్ళడిగినవీ అడగనివీ కూడా ఇచ్చొస్తూ వుంటారు.

నేనో నాసహచరుడు రవో వాళ్ళని తీసుకుపోయి తీసుకొస్తూ వుంటాం. ఈ ఆదివారం నేను వెదుతున్నాను. దానికో కారణం కూడా వుంది. రవి అక్కడి "నాన్న"లని విడిచి త్వరగా బయట పడదు. వర్షం వస్తే కష్టం కదా, అని నేను బయల్దేరాను. కారు తీసి బయటనిలబడ్డాను.. అమ్మ ఇంకా పైనించీ దిగిరాలేదు. రవి కూడా బయటికొచ్చాడు. మా ఎదురింటి మహతి వాళ్ళ నాన్నని తీసుకొచ్చినప్పటినించీ ఆ కుటుంబాన్ని చూడ్డం రవికొక ఇష్టం అయింది..మహతి పిల్లలిద్దరూ తాతతో ఆడ్డం, మహతి వాళ్ళాయన మామగార్ని స్కూటర్ మీద తిప్పడం, వరండాలో కూచున్నపుడు మహతి వాళ్ళనాన్న భుజాల మీద చేతులు వేసి మాట్లాడ్డం, అయన రోజు రవిని పలకరించడం. అన్నీ బాగుంటాయి రవికి.

రవికి "నాన్న" అంటే ఇష్టం.... అతనికి నాన్న లేదు. అతను ఇంకా అమ్మకడుపులో వుండగానే ఆయన పోయాడు. వాళ్ళింట్లో గది గదిలోనూ వుండే ఆయన ఫోటోయే అతనికి తెలుసు. తను వాళ్ళ వూరు వెళ్ళినప్పుడల్లా ఆ ఫోటోలకి కొత్త గంధం పొట్టు దండలు కొని వేసి వస్తూ వుంటాడు. మహతి వాళ్ళమ్మ ఈ మధ్యనే పోయింది. మహతి చాలా బ్రతిమిలాడిన మీదట వాళ్ళ నాన్న మొన్ననే వచ్చాడిక్కడికి..మహతి వాళ్ళ నాన్నలాగా మా అమ్మ మాతో వుండదు. తన ఇల్లు మాకిచ్చి తను పైన మూడు గదులు వేసుకుని వుంది. ఎవరిల్లు వాళ్ళకుండాలని ఆవిడ నమ్మకం. తన భోజనం కూడా తనే వండుకుంటుంది. రిటైరయినాక చాలా వ్యాపకాలు పెట్టుకుంది.

మహతీ వాళ్ళు మా ముందునించే కాల్ టాక్సీలో బయటికి పోయారు...అమ్మ వచ్చి కారెక్కింది. "నువ్వు త్వరగా తెములాలి, వర్షం వస్తే కష్టం" అని ఆమెకో హెచ్చరిక చేసి మెహర్ పిన్ని ఇంటికి పోయి ఆమెని ఎక్కించుకుని పోయే దారిలో వాళ్ళు కానీ కానీ బూట్ అంతా నింపేశారు. అప్పటికే చినుకులు మొదలయ్యాయి. అక్కడ నరసమ్మ మహలక్ష్మి. విశ్వనాథం, క్రిష్టోఫర్ వీళ్ళంతా మెహర్ పిన్నిని వదిలేసరికి వర్షం రానే వచ్చింది..వైపర్లకి పరీక్ష పెట్టింది. ఇద్దరు విలువైన వ్యక్తుల్ని జాగ్రత్తగా ఇల్లుచేర్చడం!!! పైగా అమ్మ తెల్లవార్తూనే క్రిష్ణా ఎక్స్‌ప్రెస్‌కి విజయవాడ వెళ్ళాలి. అంత పొద్దున




కార్టూన్ల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కార్టూన్

ఎన్.వి. రమణమూర్తి, విజయవాడ.

మమ్మల్ని శ్రమ పెట్టకుండా తెలిసిన ఆటో మధుని రమ్మని చెప్పింది. బట్టలు పేపర్లు సద్దిపెట్టుకుంది కూడా...

ఆదివారాలు అమ్మని భోజనానికి పిలుస్తాను... కారు దిగీ దిగడం తోనే అమ్మ లోపలికి పరిగెత్తింది. నేను మాకోసం కొన్న వాటిని తీసుకుని కారు గరాజ్‌లో పెట్టి లోపలికి వస్తూ కూచున్న వ్యక్తిని చూశాను.. ఎక్కడో చూసినట్లనిపించింది.. రవికి ఇలాంటి పండు వాకింగ్ స్నేహితులు. చాలా మంది వున్నారు..లోపలికిపోతుంటే రవే పిలిచాడు, పిలిచి "ఈమె వసంత"...అని నన్ను చూపించి, "ఈయన రామ్మోహన్ గారు, మీ నాన్నగారట" అన్నాడు ఎలాంటి ఉద్వేగమూ కనపరచకుండా...చలనం కోల్పోయి ఒక్క క్షణం ఆగి లోపలికి పరిగెత్తాను. అమ్మ స్టవ్ వెలిగించి కుక్కర్ పెట్టి, గిన్నెలో బియ్యం వేసి కడుగుతోంది......

"హాల్లో వున్నాయన్ని చూడు...రామ్మోహన్ గారట మా నాన్నట..గుర్తు పట్టు" అని రొప్పుతూ ఆవిడని చెయ్యిపట్టుకుని లాక్కొచ్చాను..

ఆవిడ వచ్చింది. ఒక్క నిమిషం నిలబడి చూసింది.

బయట వర్షం కురుస్తూనే వుంది...."పేరూ అదే!!మనిషీ అతనే" అని గిన్నెలో మరికాసిని బియ్యం వేసింది. కుక్కర్ పెట్టి అక్కడే కుర్చీలో కూచుంది...కౌంటర్ పైన వున్న కిటికీ బైట సన్ షేడ్ మీద పడే వర్షం ధారలు దీపం వెలుగులో పూసల దండల్లా మెరుస్తున్నాయి. గాలి విసురుకు స్టవ్ మంట చెదురుతుందని కిటికీ మూసేసింది అమ్మ..

నీలం జీన్స్, పైన తెల్లని టీ షర్ట్, ఖరీదుగా కనిపిస్తున్న కళ్ళజోడు, జామపండు మొహం, వెండిక్రాపు...నన్ను పరిచయం చేసినప్పటి ఆయన చిరునవ్వుకి నేను ప్రతిగా నవ్వలేదు.

ఎలా నవ్వుతాను నేను?

రవితో నా పరిచయం స్నేహమై, అది స్థిరపడి, ఒకరి వ్యక్తిగత విషయాలు ఒకరం తెలుసుకున్నప్పుడు అతను "అయ్యో!! నీకూ నాన్న లేడా? మన ఇంట్లో ఒక నాన్నైనా ఉంటాడనుకున్నా.." అన్నాడు

"నువ్వు మీనాన్న ఫోటోకి దండలు మారుస్తూ ఆయన్ని చూస్తూ ఉంటావు. మా ఇంట్లో మా నాన్న ఫోటో లేదు. వున్నా దానికి మేము దండలు వెయ్యలేము...ఎందుకంటే ఆయన చనిపోలేదు. మమ్మల్ని విడిచి వెళ్ళిపోయారు...." అని చెప్పాను.

రవి తల్లి తన భర్తతో కలిసి జీవించింది కేవలం మూడేళ్ళకే ఆవిడ ఆయనకి పరమ భక్తురాలై పోయింది. ఆయన్ని గురించి కొడుక్కి ఎంతో గొప్పగా చెప్పింది. అంతే కాదు తండ్రి లేకపోవడం చాలా దురదృష్టం అనీ ఆయన వుండి వుంటే రవి ఇంకా వృద్ధిలోకొచ్చే వాడనీ చెప్పింది. అదంతా రవి నమ్మాడో లేదో కానీ "నాన్న" లేకపోవడాన్ని వృత్తంలో ఒక క్వాడ్రెంట్ లేకపోవడమంటాడు...

అమ్మ టేబిల్ మీద నాలుగు కంచాలు పెట్టింది..రవి ఆయన్ని భోజనానికి పిలిచాడు. వర్షం కురుస్తూనే వుంది. అమ్మ సరిగ్గా తినలేకపోతుందేమో అనుకున్నాను. ఎదురుగా అసలొక మనిషి లేనట్లు.

శుభ్రంగా తినేసి తడుస్తూనే మెట్లెక్కి తన ఇంట్లోకి వెళ్ళిపోయింది. తినేటప్పుడు రవీ ఆయనా ఏవో మాటలు మాట్లాడారు కానీ అమ్మా నేనూ మౌనంగా వుండిపోయాం.

రవి ఆయనకి అతిధులకిచ్చే గదిలో పక్క వేసి పడుకోమన్నాడు. వర్షం కురుస్తూనే వుంది...

''నేను వసంతతో మాట్లాడాలి'' అన్నాడాయన...

నాలో పైకి ఎగతన్నుకు వస్తున్న ఉద్వేగాలని బలవంతంగా ఒక పక్కకి నెట్టి, నాకేమాత్రమూ ఆయన పట్ల ఆసక్తి లేదని తెలియాలని, చెక్క ముక్కలాంటి మొహంతో ఆయన ఎదురుగా కూచున్నాను.

ఆయన చెప్పాడు. ఆవిడ పోయాక అమెరికన్ కోడలు అక్కడికి తీసుకుపోయింది..జీన్స్, టీ షర్ట్‌లయితే అలవాటయ్యాయి కానీ అక్కడి జీవన

విధానం పడలేదు. వచ్చేసి బెంగుళూరులో ఒక హోమ్‌లో వుంటున్నాడు. ఏదో పెళ్ళికని హైదరాబాద్ వచ్చి హోటల్‌లో దిగాడు. చూసి పోవాలనిపించి వచ్చి వర్షంలో ఇరుక్కుపోయాడు.

చూసి "పోదామని" వచ్చాడు, సంతోషం... ఎప్పుడనగా వెళ్ళాడు?

ఆయన చెప్పినవన్నీ మాకు తెలిసినవే.. ఆంధ్రప్రదేశంలో బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు,అసూయాపరులు, వార్తాహరులెందరో వార్తలకి కాస్త రంగూ రుచీ వాసనా కలిపి చేరవేస్తూ వుంటారు.

''పడుకోండి పొద్దుపోయింది''. అనగలిగానంతే

పైకి..అమ్మ దగ్గరకి..ఆవిడ అప్పుడే లైట్లు తీసేసి పడుకున్నట్టుంది.

ఆవిడ నిజంగా నిద్రపోతుందా? తన జీవన ఘట్టాలను సింహావలోకనం చేసుకుంటోందా?

ఉయ్యూర్లో సాంబయ్య గారమ్మాయి...మహలక్ష్మి

విజయవాడ స్టెల్లా కాలేజీ హాస్టల్లో ఉండి బి.ఎ ఇంగ్లీష్ చదివేటప్పుడు. వాళ్ళ నాన్న ఆదివారం వచ్చిందంటే దాదాపు అమ్మాయిలందరికే సరిపడే చెక్కలూ చేగోడీలూ మినప సున్నుండలూ మోసుకొచ్చేవాడు...అమ్మాయి శనివారం స్నేహితులతో ఏలూరురోడ్డులో రవీంద్ర కూల్ డ్రింక్స్‌లో ఫ్రూట్ సలాడ్, ప్రబోధా బుక్ సెంటర్నించీ మిల్స్ అండ్ బూన్లు, నవరంగ్‌లో ఇంగ్లీష్ సినిమాలు చూస్తూ పెరిగేసి బుద్ధిగా చదివేసి ఫస్ట్‌క్లాస్‌లో పాసయిపోయింది. సుబ్బయ్య ఒక్కగానొక్క కూతురికి అక్షణమైన బ్యాక్ ఆఫీసర్ సంబంధం తెచ్చాడు....ఎవరెవర్నో పట్టుకుని అతనికి విజయవాడ బదిలీ చేయించాడు. అద్దెకి ఇల్లు కుదిర్చి దాన్ని నిండా సామాన్లు నింపాడు. వారం వారం వాళ్ళమ్మ సరోజనమ్మ ఉయ్యూర్నించీ రెండు స్టీల్ కారియర్లు, రెండు సంచులూ మోసుకుని బస్సెక్కి విజయవాడొచ్చేది......కూరగాయలు, కోడిగుడ్లు, కొబ్బరిబొండాలు,కుంకుడుకాయ పొడి....రుబ్బిన ఇండ్లీపిండి, దోసెపిండి ఆవిడ దృష్టికొచ్చిన ప్రతిదీ మోసుకొచ్చేది....పనిచేసి పెట్టడానికొక మనిషిని కూడా తీసుకొచ్చింది......సుఖపడ్డం అంటే అట్లా వుండాలని అందరూ అనుకునేవాళ్ళు....ఎవర్నైనా అనుమానించడం, దేన్నైనా సందేహించడం, పోట్లాడడం అలాంటివేవీ లేని స్వభావం...

మహలక్ష్మి వరండాలో కుర్చీలో కూర్చుని అప్పుడె వచ్చిన వారపత్రిక సీరియల్లో లీనమైపోయింది. ఆమె మూడేళ్ళ కూతురు వసంత కింద చాప మీద కూచుని ఆడుతోంది. మహలక్ష్మి

## నాయకత్వం

### దివికుమార్

**చేలో** పడిన గుడ్డెద్దు
ముక్కలు ముక్కలుగా విరిగిన చుక్కాని
నాయకత్వం లేని యుద్ధసైన్యం
అనుభవమైనా అందివ్వని గెలుపోటముల్లాంటివి

లక్ష్యశుద్ధిలేని కార్యక్రమం
విధానాలూ వైఖరులూ లేని సంస్థా
చిరుచిత్రంగా పల్టీలు కొట్టే
రంగు రంగుల బొమ్మల్లా వుంటాయి.

సిద్ధాంతం ఎరుగని ఆచరణా
నిర్మాణం కాలేని ఉద్యమం
మెదడులేని శిరస్సుతో
గుడిగుడి గుంజం ఆటాడుతుంది
మన దేశీయ పూర్వ నాయకులు కొందరు
విదేశాలలో 'తల' ఎత్తారు
నేటి పాలకులూ, ప్రతినాయకులూ
స్వీయభాషా పాదాలతో కాక
ఇంగ్లీషు తలలపై నడిపిస్తూ
మెడమీద తలవున్న వారందర్నీ
విదేశాలకు పరుగులు తీయిస్తున్నారు
అందుకే.... తల్లి లేని బిడ్డా
కంచె లేని చేనూ
నాయకత్వంలేని నేటి దేశంలా
శోభించవు క్షోభిస్తాయి
సమాజాన్ని ఒక్కడుగైనా అభ్యుదయపథంలో
నడిపించలేనివాడు నాయకుడు కాడు
మట్టిమూలాలలోకి గట్టిగా వేళ్లు దింపుకునే
విద్యార్థి.... నాయకుడు
మట్టిలో నుండి మాణిక్యాలు పుట్టించే
ఉపాధ్యాయుడు..... నాయకుడు
రోగగ్రస్త సమాజానికి శాస్త్రీయ పరికరాలతో
చికిత్స చేసే వైద్యుడు, నాయకుడు
స్వయంభువు కానివాడూ
సమాజపు నీటిలో చేపైనవాడూ, నాయకుడు
గడ్డిపోచల్ని వెంటిలా సంఘటితపరిచి
మదమెక్కిన ఏనుగుల్ని బంధింపజేసేవాడు
నాయకుడు
త్యాగానికి పర్యాయపదమయేవాడూ
సాహసానికి సౌందర్యాలద్దేవాడూ,
తాను కరుగుతూ దేశానికి వెలుగు చూపేవాడూ
తాను పొరుగుతూ భవిష్యత్తుకు
బాటలు వేసేవాడు నాయకుడు

నిరాశల నిప్పుల గుండంలో కూడా
ఆశల మందారాల్ని పుష్పించగలవాడు, నాయకుడు
నాయకత్వం అంటే, చరిత్రకు చోదకమైన యుగచైతన్య
గాఢాంధకార సమాజ గర్భం నుండి రెపరెపలాడుతూ
ఎగుస్తున్న సూర్యతేజ
బీభత్సాల్ని సౌందర్యవంతం గావించే సృజనశీలం
ఇన్నెందుకు, నాయకత్వం అంటే
సౌష్టవమైన ప్రతి కవితకూ అర్థవంతమైన ఒక శీర్షిక

కడుపులో మరొకజీవి అంకురిస్తోంది...అప్పుడు ఆమె భర్త రొప్పుకుంటూ వచ్చి "లక్ష్మీ, నేను అర్జంటుగా బ్యాంక్ పని మీద హైదరాబాద్ వెడుతున్నా....రావడానికి ఒక వారం పట్టచ్చు....మీ అమ్మనొచ్చి నీకు తోడుండమని కబురు పెట్టు..." అని చెప్పేసి సూట్కేసొకటి సద్దుకుని వెళ్ళాడు........

ఇప్పుడు చూసి పోదామని వచ్చాడు....రెండున్నర దశాబ్దాల తరువాత!!

అమ్మ వచ్చినప్పుడల్లా ఇల్లు సద్ది కావాల్సినవన్నీ అమర్చి పోయేది. పండగలకి బట్టలు కొనేది...రామ్మోహన్ తన జీతంలో కాస్త బ్యాంక్‌లో వేసుకుంటూన్నాని మిగతాది మహలక్ష్మి కిచ్చేవాడు.

ఏ విషయం గురించీ గట్టిగా ఆలోచించే అవసరం లేకుండా నాలుగేళ్ళు నల్లేరు మీద నడక...

"అతను వెళ్ళి వారం దాటింది కదరా!!! ఫోనయినా పెట్టలేదేమిటీ" అమ్మ

పనికాలేదేమో

ఒక సారి వాళ్ళ ఆఫీస్‌కి ఫోన్ చేసి చూడు

పది రోజులు కూడా దాటింది

చదువుతున్న సులోచనారాణి నవలని విసుగ్గా పక్కన పెట్టి అతను పని చేసే బ్యాంక్‌కి ఫోన్ చేసింది మహలక్ష్మి.

వాళ్ళు ఆమె నెత్తి మీద ఒక బండ రాయి వేశారు.......

ఉయ్యూర్నించీ సుబ్బయ్యొచ్చాడు. బ్యాంక్‌కి వెళ్ళి నిజానిజాలు కనుక్కొచ్చి రంకెలు పెట్టాడు. రామ్మోహన్ తల్లితండ్రులని కలిసి తిట్టొచ్చాడు. బంధువుల్ని, మిత్రుల్ని, అయినావాళ్ళన్ని కాని వాళ్ళని, ఆరా తీశాడు.

మహలక్ష్మి సుఖాల ప్రపంచం లోనించీ బయటకొచ్చింది. ఆమెని చూసి అసూయ పడ్డవాళ్ళు జాలి పడ్డారు.....

"పోలీస్ రిపోర్ట్ ఇద్దాం" అన్నాడు సుబ్బయ్య..

"వాడి ఎదాన ఎంత కట్నం పోశాం!!!" అని గుండెలు బాదుకుంది సరోజినమ్మ.....

పోలీస్ రిపోర్ట్ వద్దని చాలా మంది సలహా ఇచ్చారు....కడుపులో పిల్ల బయటికి వచ్చేదాకా ఆమెని మానసికంగా వత్తిడి పెట్టొద్దన్నారు....

మహలక్ష్మి . నవలలూ సీరియళ్ళూ పక్కన పెట్టి ఆలోచించడం మొదలు పెట్టింది. వార్తాహరులు వార్తలు తెస్తున్నారు. నిజాలు తెర చీల్చుకుని బయటకొచ్చాయి.....

తను విన్న చూసిన ఎన్నో జీవితాలు కళ్ళ ముందుకొచ్చాయి.

"మనకతనొద్దు నాన్నా!! ఆవిడనే వుంచుకోనీ.." అన్నది మహలక్ష్మి..

అంత గట్టి నిర్ణయం ఆమోదించడానికి సుబ్బయ్యా సరోజినమ్మా కాస్త సమయం తీసుకున్నా వాళ్ళకి కూతురూ, ఉన్న కాస్త పొలమే ప్రాణం కనక, చంటి బిడ్డనీ ఎడబిడ్డనీ తమ భుజాల మీద వేసుకుని మహలక్ష్మిని యూనివర్సిటీకి పంపించారు..ప్రపంచ ద్వారాలు తెరిచారు. కాళ్ళకి శక్తినిచ్చారు. కళ్లల్లో బెదురు పోగొట్టారు. మాటకి పదును ఇచ్చారు. ఆలోచనకి స్వేచ్ఛ ఇచ్చారు..."నాన్నంటే మానాన్నే" అనుకుంది మహలక్ష్మి.

పెళ్లికి ముందు రామ్మోహన్ ప్రేమించిన లలిత, పెళ్ళైనా అతనితో రహస్య సంబంధం పెట్టుకుందని నాలుగేళ్ళు తెలుసుకోలేక పోవడం, తన అమాయకత్వం కాదు. మనుషుల్లో నమ్మకం.

ఏం చెప్పినా ఏంచేసినా సందేహించక పోవడం తమ సంస్కారమే కాని పల్లెటూరి వెర్రిబాగులతనం కాదు. చెయ్యవలసింది చెయ్యలేక పోవడం,పిరికితనమైతే, ఆ పిరికితనానికి ఇద్దరు స్త్రీలను బలి చెయ్యడం నేరం. పెళ్ళై ఇద్దరు బిడ్డలకు తండ్రైనవాణ్ణి ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్‌మెయిల్ చేసి ఎద్దుకుపోవడం, ప్రేమ కిందికి వస్తుందేమో కానీ తనకి నచ్చదు. వాళ్ళిద్దర్నే ఉండమను..మనకొద్దు.

మహలక్ష్మి చదువులోంచి. ఉద్యోగంలోంచి. దాని విరమణనించీ ఇప్పుడు ఇతర వ్యాపకాల్లోకి ఎదిగింది. పిల్లల్ని ఎదగనిచ్చింది. మాట్లాడనిచ్చింది. అనుకున్నది చెయ్యనిచ్చింది. తను కోరుకున్న స్వేచ్ఛ ఇతరులకి కూడా వుంటుందని గుర్తించింది.

ఇలాగే అనసూయత్త మొగుడు....భార్యనీ కొడుకునీ వదిలి పాతప్రియురాలితో వెళ్లిపోయాడు. ఇలా పిరికిగా చెప్పకుండా కాదు. ఏచేస్తారో చేసుకోండని చెప్పి మరీ పోయాడు. అనసూయత్త చదువుకోలేదు. తరువాత చదువుకోవాలనీ అనుకోలేదు. పుట్టింట్లోనే వుండిపోయింది. కొడుక్కి పెళ్ళి కూడా అయ్యాక ఆవిడ భర్త ప్రియురాలు చనిపోయింది. ఎందుకు పలకరించడానికి వెళ్ళిందో అర్థంకాదు. అక్కడే వుండిపోయింది....

ఆసంగతి తెలిసినప్పుడు మహలక్ష్మి "ఒక సారి మూసేసిన తలుపు మళ్ళీ తియ్యడానికి మనసెలా ఒప్పుతుందో!! పాపం అనసూయ" అంది. "నేనయితే ఆ తలుపు తీసేసి గోడ కట్టేస్తాను." అని కూడా అంది. ఆవిడ రామ్మోహన్ గారికి మేడ మీద తలుపు తియ్యదు.

రవి అతన్ని పిలిచి లోపల కూర్చో పెట్టి నందుకు కూడా ఏమీ అనదు. ఎవరిల్లు వాళ్ళిష్టం. ఎవరి సెన్టిమెంట్లు వారిష్టం.....ఎవరి నిర్ణయాలు వారిష్టం.....

రేపు పొద్దున ఆయన వెళ్లబోతూంటే "ఇంకా రెండు రోజులు వుండండీ" అని రవి అన్నా ఆవిడేం అనదు..మరి నేనేం అనాలి?

"మీ ఇల్లు మీ ఇష్టం" అంటుంది..

నిద్ర రావడం లేదు..వర్షం జోరు తగ్గినట్లే వుంది...

మంచం మీదనించీ లేచి మంచి నీళ్ళు తాగుదామని వస్తుంటే అద్దంలో మొహం చూసి ఉలిక్కి పడ్డాను..ఆయన్ని చూడగానే ఎక్కడో చూసినట్టు ఎందుకనిపించిందో తెలుస్తోంది...ఆయనంతా నా పోలికే...నన్ను చిన్నప్పుడంతా జాంపండు అనేవాళ్ళు...ఎక్కడో సానుభూతి అంకురిస్తోందా?? ఇదేమిటిలా? నేను కూడా రవిలాగా? అమ్మలా నేను గోడ కట్టుకోలేదు..కంచ మాత్రవేం వేశాను..ఎందుకంటె నేను గోడ కట్టే పరిస్థితులు ఏర్పరచని సంస్కారం మా అమ్మది..తన స్వేచ్ఛకి ఎవరు అడ్డొచ్చినా ఊర్కొని ఆమె ఎవరి స్వేచ్ఛనీ ప్రశ్నించదు... నేనేం చెయ్యాలో తెల్లవారేలోగా నేను తేల్చేసుకోవాలి.



కార్టూన్ల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కార్టూన్

- వినోద్.